క్లుప్తంగా

ఆర్థికసాయం

పర్వతగిరి : మండలంలోని చింతనెక్కొండ గ్రామానికి చెందిన తాళ్ల కొమ్మాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా మంగళ వారం సర్పంచ్ గటిక సుష్మ, ఉపసర్పంచ్ దేవేందర్ కుటుంబ సభ్యులను పరామ ర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

గుడుంబా స్థావరాలపై దాడి



ఖానాపురం : గుడుంబా తయారీకి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తిరుపతి, ఎక్సైజ్ ఎస్సై రాజేశ్వరీ హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని బోటి మీదితండాలో గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్, పోలీస్‌శాఖల ఆధ్వర్యంలో దాడులు నిర్వహిం చారు. ఈసందర్భంగా 530లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి ఐదులీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా తయారు చేస్తున్న భూక్యా జ్యోతిపై కేసు నమోదు చేసి నట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లా డుతూ గుడుంబా విక్రయాలు చేస్తే పీడీయాక్ట్ లు నమోదు చేస్తామని హెచ్చరించారు. సిబ్బం ది మహేందర్, సుమన్ పాల్గొన్నారు.

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ



హసన్‌పర్తి : ఇంటర్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సైకిళ్లు పం పిణీ చేశారు. దూప ఫౌండేషన్ అధ్యక్షుడు చల్లా అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు కొమ్మిడి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డుతూ లక్ష్యాన్ని ఎంచుకుని కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా ఉం డేందుకు ఫౌండేషన్ సైకిళ్లు పంపిణీ చేస్తు న్నట్లు వివరించారు. అధ్యక్షుడు చల్లా అమరేం దర్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేదల విద్యార్థు లకు దూప ఫౌండేషన్ అండగా ఉంటుంద న్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు రాజేష్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, అక్షయ్‌యాదవ్, రాజే ష్‌గౌడ్, అధ్యాపకులుపాల్గొన్నారు.

‘వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించండి’

చెన్నారావుపేట: వీఆర్‌ఏల సమస్యల్ని పరిష్క రించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు రాజు మంగళవారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ.. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మె ల్యేలకు 23 వేల మంది వీఆర్‌ఏలకు ప్రమో షన్, పేస్కేల్, 55 ఏళ్లు నిండిన వీఆర్‌ఏలకు వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కార్య క్రమంలో ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, శోభ, స్రవంతి, అశోక్, కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

పోగొట్టుకున్న మొబైల్ అప్పగింత



శాయంపేట : పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను బాధితుడికి అప్పగించిన సంఘటన మం గళవారం చోటు చేసుకుందని సీఐ శ్రీనివాస రావు, ఎస్సై వీరభద్రరావు తెలిపారు. గత నెల 17న ఆత్మకూర్ మండలం కామారం గ్రామా నికి చెందిన భరత్‌కుమార్ శాయంపేట మండ లం కాట్రపల్లికి పెళ్లికి రాగా ఆ వివాహంలో మొబైల్ పోగొట్టుకున్నాడు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా ఫోన్ ట్రేస్ చేసి బాధితుడికి అప్పగించినట్లు తెలిపారు. సీఐ, ఎస్సై, సిబ్బం దికి బాధితుడు కృతజ్ఞతలు తెలిపాడు.

ప్రతి గింజనూ కొనుగోలు చేయాలి

శాయంపేట : ఆరుగాలం కష్టపడి రైతులు పం డించిన ప్రతి గింజనూ రాష్ట్ర ప్రభుత్వమే కొను గోలు చేస్తుందని పాలకులు చెబుతున్నా ఆచర ణలో సాధ్యం కావడంలేదని టీపీసీసీ సభ్యు లు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్ చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని మక్కల కొనుగోలు కేం ద్రంలో నిల్వ ఉన్న మక్కలను కాంగ్రెస్ ఆధ్వ ర్యంలో సందర్శించారు. అనంతరం రైతులు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా రాష్ట్ర ప్రభు త్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు చిందం రవి, నిమ్మల రమేష్, నాగేశ్వర్‌రావు, రవిపాల్, మార్కండేయ, పత్తి శ్రీను, ప్రపంచరెడ్డి, రాజు, రాజేందర్, చిరంజీవి, శివాజీ, కట్టయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జేపీఎస్‌ల పాత్ర కీలకం

- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..



ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న జేపీఎస్‌లు

నర్సంపేట : గ్రామపంచాయతీల సుందరీకరణ, అభివృద్ధిలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కీలక పాత్ర పోషించారని ముఖ్యమంత్రి కేసీఆర్ అం దుకు తగ్గట్టుగా రూ.15వేల వేతనాన్ని రూ.28వేలకు పెంచినట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గుర్తుచేశారు. జేపీఎస్‌ల సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్, పం చాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా చూస్తానని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళ వారం జేపీఎస్‌లు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ కాలం పూర్తయిన కార్యదర్శులను రెగ్యులర్ చేస్తానని చెప్పిన మాటకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కొం దరి మాయమాటలకు నమ్మి మోసపోయి వారి మోసపూరిత కుట్రలను అర్థం చేసుకొని విధుల్లో చేరిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఎల్లవేళలా ఏ సమస్య వచ్చిన మీ తరఫున కొట్లాడతానని తెలిపా రు.కార్యక్రమంలో బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, గ్రామ కార్యదర్శులు కూస రం జిత్, అజయ్, విష్ణు, సురేష్, మధు, రాజ్‌కుమార్, భాను, ప్రకాష్, రమ్య, సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్ సేవలు ప్రారంభం

అత్యవసర అంబులెన్స్ సేవలను ఏజెన్సీ గ్రామస్తు లు వినియోగించుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రోటరీ క్లబ్ నర్సంపేట, గ్లోబల్ ఛాంపియన్స్ హైదరాబాద్ రామాలయం కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కొత్తగూడ ఏజె న్సీ గ్రామాల ప్రజల అత్యవసర సేవల నిమిత్తం ఏర్పాటు చేసిన అంబులెన్స్ సర్వీస్‌ను ప్రారంభిం చారు. కార్యాలయంలో రోటరీ క్లబ్ నర్సంపేట అధ్య క్షుడు గుడిపూరి పవన్‌కుమార్, సెక్రటరీ బాదం రం జిత్, రోటరీ బాధ్యులు వైద్యనాథ్, ఇరుకు కోటేశ్వర్ రావు, గోప్ప జయపాల్‌రెడ్డి, మోతె జయపాల్‌రెడ్డి, నామాల సత్యనారాయణ, బొద్దిరెడ్డి నర్సింహారెడ్డి, కంది గోపాల్‌రెడ్డి, కోమాండ్ల భూపాల్‌రావు, సుధాక ర్, బక్కారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం



సమావేశంలో మాట్లాడుతున్న కుమారస్వామి

నల్లబెల్లి : రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యా యని జిల్లా రైతు సంఘం నాయకుడు కొరబోయిన కుమారస్వామి అన్నారు. మండలంలోని రుద్రగూ డెంలో ఆ సంఘం మండల కమిటీ సమావేశం మం గళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోదీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. ఫలితంగా రైతులుకు పెట్టుబడి రాక అప్పుల పాల వుతూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం రైతు రుణాలను పూర్తి స్థాయిలో మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు కడియాల వీరాచారి, కడియాల మనోహర్, కల్‌నాయక్, లింగయ్య, గాదె మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వామపక్ష బహుజన శక్తులు ఐక్యమవ్వాలి

- ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి



మాట్లాడుతున్న గాదగోని రవి

నర్సంపేట: ప్రజా సమస్యలు పరిష్కారమవ్వాలంటే వామపక్ష బహుజన శక్తులు ఐక్యం కావాలని ఎంసీపీ ఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు నిచ్చారు. మంగళవారం పట్టణంలో ఎంసీపీఐ(యూ) డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వామపక్ష బహుజన శక్తులు ఒక ఫ్రంట్‌గా ఏర్పడి సెక్యులర్ ప్రజాస్వామిక శక్తులను కలుపుకుని శాసన సభ, పార్లమెంట్ అన్ని స్థానాల్లో పోటీ చేయాల న్నారు. ఇది ఎన్నికల ఎన్నికల అనంతరం ప్రజా సమస్యలపై పోరాడడానికి వేదికగా నిలవాలన్నారు. ఎంసీపీఐ(యూ)కి సీపీఐ, సీపీఎం, అన్ని బహుజన వామపక్ష శక్తులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఎంసీపీఐ(యూ) రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు జూన్ 4, 5, 6 తేదీల్లో నర్సంపేట వాసవి కల్యాణ మండపం లో జరుగుతాయని, 4వ తేదీన సాయంత్రం 4గం టలకు నర్సంపేటలో ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కుసుంబ బాబురావు అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో ఎం సీపీఐ(యూ) కేంద్ర కమిటీ సభ్యులు గోను కుమార స్వామి, వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నాగెల్లి కొమురయ్య, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానంద, కలకోట్ల యాద గిరి, జన్ను రమేశ్, సింగతి మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

సాల్మన్‌రాజుకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి



పాస్టర్లను సన్మానిస్తున్న బాధ్యులు

వర్ధన్నపేట : తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి గోనె సాల్మన్‌రాజుకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని వర్ధన్నపేట నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు జె.ప్రభాకర్ ప్రభుత్వా న్ని కోరారు. మంగళవారం వర్ధన్నపేట పట్టణంలో అన్ని మండలాల అధ్యక్షులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శి సాల్మన్‌రాజుకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మైనారిటీలకు గుర్తింపు ఇవ్వాలని కోరుతూ తీర్మానం ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. హైదరాబాద్‌లో 125అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఘనత సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు దక్కిం దన్నారు. అనంతరం అధ్యక్షులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు మార్క్, డేవిడ్, కుమార్‌పాల్, ఎల్.ఇంద్రయ్య, భాస్కర్, జీవవృక్షం, సుమన్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



చెన్నారావుపేట : మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన నర్సయ్య ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు. కాగా బాధిత కుటుంబాన్ని రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్ పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. దోని రాంచంద్రు, మంజుల, వినోద, మల్లయ్య, వీరు, రాములు, ఎల్లయ్య పాల్గొన్నారు.

నీటిట్యాంక్ అపహరణ

ఖానాపురం : నీటి ట్యాంక్ అపహరణకు గురైన సం ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డు సమీపంలో గల గోదాం వద్ద మార్కెటింగ్ అధికారులు నీటిట్యాం క్‌ను ఏర్పాటు చేశారు. హమాలీలకు తాగునీరు అందించడానికి ఏర్పాటు చేసిన ట్యాంక్‌ను రెండు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు అపహరిం చుకుపోయారు.

దోమల వృద్ధిని అరికట్టాలి



గీసుకొండ : ప్రపంచ డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా గీసుకొండ పీహెచ్‌సీ నుంచి అంబే డ్కర్ సెంటర్ వరకు మంగళవారం వైద్యులు, సిబ్బంది డెంగీ నివారణ ర్యాలీని నిర్వహించారు. దోమల వృద్ధిని అరికట్టాలని, జ్వరం వస్తే రక్త పరీక్ష లు చేయించుకోవాలని అవగాహన కల్పించారు. సీహెచ్‌ఓ బి.మధుసూదన్‌రెడ్డి, ఆయుష్ డాక్టర్ రేవతి, సూపర్‌వైజర్లు కిరణ్ కుమార్, పద్మ, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్‌ఎం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి సన్మానం

రాయపర్తి : పదోతరగతి వార్షిక ఫలితాల్లో మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుకున్న గజ్జెల్లి నవ్యశ్రీ 9.7 జీపీఏ సాధించి మండలటాపర్‌గా నిలిచింది. కాగా మంగళవారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నవ్యశ్రీని శాలువాతో సత్కరించడంతోపాటు రూ.1,016లను అందించి నట్లు ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డీఓ గుగులోత్ కిషన్‌నాయక్, ఎంఈఓ నోముల రం గయ్య, పూస మధు, సర్పంచ్‌లు రెంటాల గోవర్ధన్ రెడ్డి, కోదాటి దయాకర్‌రావు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



బీమా పథకాలపై వివరిస్తున్న వేణుధనుంజయ

దుగ్గొండి : ఆర్థిక అవసరాలకు ప్రైవేట్ ఫైనాన్స్‌ల జోలికి వెళ్లి ఇబ్బందులు పడొద్దని నేరుగా బ్యాంకు లను సంప్రదించి రుణాలు పొందాలని ఏపీజీవీబీ మేనేజర్ వేణుధనుంజయ అన్నారు. మండలంలోని మందపల్లిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథ కంలో పనులు చేస్తున్న కూలీలకు ఆర్థిక అక్షరాస్య తపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి వ్యక్తి బ్యాంకు లో ఖాతా కలిగి ఉండటంతో పాటు కుటుంబ భద్రత కోసం జీవన్ జ్యోతి, సురక్ష బీమా, అటల్ పెన్షన్ స్కీమ్‌లలో చేరాలన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 2లక్షలు, సాధారణ మరణానికి రూ.2లక్షలు అందించడం జరుగుతుందన్నారు. ఏడాదికి రూ.1,000 చెల్లించి ఎస్‌బీఐ జనరల్ ఇన్సూ రెన్స్‌లో బీమా తీసుకుంటే రూ. 20లక్షల ప్రమాద బీమా అమలులోకి వస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో విజేందర్, బ్యాంక్ మిత్ర సరిత, ఫీల్డ్ అసి స్టెంట్ రాణి పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు



నెక్కొండ: కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రాము



ఖానాపురం : అయోధ్యనగర్‌లో..

నెక్కొండ : రైతులు దళారులను నమ్మి మోసపోవ ద్దని నెక్కొండ పీఏసీఎస్ చైర్మన్ మారం రాము అన్నారు. మండలంలోని తోపనపల్లి గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ.. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు జి.కుమార్, మహ్మద్ ఫకీర్‌మియా, ఏఈఓ అనూష, పీఏసీఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, గుంటుక సోమయ్య, ఉప సర్పంచ్ బండారు సమ్మయ్య, వడ్డె యాకాంబ్రం, నాయకులు కొయ్యడి శ్రీనివాస్, రాజు, కర్ణాకర్, వెంకన్న, హరికృష్ణ, రైతులు, తదిత రులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఖానాపురం : మండలంలోని బండమీది మామిడి తండా, అశోక్‌నగర్, అయోధ్యనగర్‌లోని గోదాదేవి మహిళా రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఓడీ సీఎంఎస్ చైర్మన్ రామస్వామి, ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దళారులను ఆశ్రయించి రైతు లు మోసపోవద్దని ఆయన సూచించారు. తేమ శాతం వచ్చిన వెంటనే రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సెం టర్ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్‌లు జర్పుల అశోక్, ఐలయ్య, వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్‌లు లింగమూర్తి, కుదురుపాక రాములు, కుందనపెల్లి శైలజ, సొసైటీ డైరెక్టర్ గం గాధరి రమేష్, దేవేందర్‌రావు, కరుణ, సొసైటీ సీఈఓ ఆంజనేయులు, రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఎల్లమ్మ బోనాలు



అమ్మవారి వేషధారణలో కళాకారుల ప్రదర్శన

గీసుకొండ : మండల కేంద్రంలో మంగళవారం రాత్రి ఎల్లమ్మ బోనాలను భక్తి శ్రద్ధలతో నిర్వహిం చారు. గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కంతమహేశ్వ రస్వామి(కాటమయ్య) ఐదేళ్ల వేడుకల సందర్భంగా రెండో రోజు బోనాలతో తరలివచ్చి ఆలయం వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. నేడు బుధవారం సాముహిక వన భోజనాలు ఉంటాయన్నారు. గౌడ సంఘం అధ్యక్షుడు పొగాకు భిక్షపతి, వీరగోని రాజ్‌కుమార్, గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కొనసాగుతున్న సీఎం కప్ క్రీడలు



ఖానాపురం: ఖోఖో ఆడుతున్న క్రీడాకారులు



దుగ్గొండి: కబడ్డీ విజేతలను అభినందిస్తున్న అధికారులు

ఖానాపురం : అశోక్‌నగర్ సైనిక్‌స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సీఎం కప్–2023 క్రీడలు రెండవ రోజు కొనసాగాయి. ఎంపీడీఓ సుమణవాణి ఆధ్వ ర్యంలో క్రీడలను నిర్వహించారు. ఇందులో భాగం గా వాలీబాల్, ఖోఖో క్రీడలను మంగళవారం ముగించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పీడీ లు, తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ విజేత వెంకటాపురం..

దుగ్గొండి : మండల స్థాయి సీఎం కప్–2023 క్రీడో త్సవాలు మంగళవారం రెండో రోజు కొనసాగాయి. కబడ్డీ క్రీడలలో వెంకటాపురం క్రీడాకారులు ప్రథమ బహుమతి సాధించగా నాచినపల్లి క్రీడాకారులు ద్వితీయ బహుమతి పొందారు. వాలీబాల్, ఖో ఖో పోటీల ఫైనల్స్ బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కృష్ణప్రసాద్ తెలిపారు. ఈకార్యక్రమంలో సీఐ సూర్యప్రసాద్, తహసీల్దార్ సంపత్, ఎంపీఓ శ్రీధర్‌గౌడ్, ఎస్సై నవీన్‌కుమార్, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరిలో..

పర్వతగిరి : మోడల్ స్కూల్‌లో నిర్వహిస్తున్న మం డల స్థాయి సీఎం కప్–2023 క్రీడా పోటీలు మంగ ళవారం కొనసాగాయి. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ విభాగాల్లో క్రీడాకారులు పోటీ పడ్డారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కోమి, ఎంపీడీఓ చక్రాల సంతోష్‌కుమార్, ఎంపీఓ పాక శ్రీనివాస్, నోడల ఆఫీసర్ లింగారెడ్డి, ఆర్ఐ భారతి, పీఈటీలు, పంచాయతీ కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

రాయపర్తిలో..

రాయపర్తి : మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలు మంగళవారం రెండోరోజుకు చేరుకు న్నాయి. మండలకేంద్రంలోని క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన వాలీబాల్, ఖోఖో, కబడ్డీ క్రీడల్లో యువతీ, యువకులు పోటీపడ్డారు. ఫైనల్ మ్యాచ్‌కు చేరుకున్న క్రీడాకారులను నేడు జిల్లాస్థా యికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రం గు కుమార్‌గౌడ్, తహసీల్దార్ కుసుమ సత్యనారాయ ణ, ఎంపీడీఓ గుగులోత్ కిషన్‌నాయక్, ఎస్సై బం దారి రాజు, నోడల్ అధికారి గారె కృష్ణమూర్తి, ఎం పీఓ రామ్మోహన్, ఏపీఎం అశోక్‌గౌడ్, మండల ప్రధానకార్యదర్శి పూస మధు, రెంటాల గోవర్ధన్ రెడ్డి, కోదాటి దయాకర్‌రావు, సజ్జన్, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, పీఈటీలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు తప్పనిసరి



సభ్యత్వ రశీదు అందజేస్తున్న రుద్ర ఓంప్రకాశ్

నర్సంపేట : 18సంవత్సరాలు నిండిన పద్మశాలీలు సభ్యత్వ నమోదు చేయించుకోవాలని పట్టణ పద్మ శాలీ సంఘం నర్సంపేట అధ్యక్షుడు రుద్ర ఓంప్ర కాశ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం ఎన్నికలను పురస్కరించుకొని రాష్ట్ర అధ్య క్షుడి ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్‌లో సభ్యత్వ నమోదు చేపట్టినట్లు తెలిపారు. ప్రతీ కుటుంబంలో 18సంవత్సరాలు నిండిన వారు సభ్యత్వ నమోదుకు అర్హులన్నారు. రూ.100 తాత్కా లిక నమోదు, రూ.వెయ్యి శాశ్వత నమోదుగా సభ్య త్వం చేసుకుని పద్మశాలీ ఐక్యత, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బాల్నె సర్వేశం, కుసుమ భద్రయ్య, కూచన శ్రీనివాస్‌రావు, శ్రీరాముల శంకరయ్య, మెరుగు సాంబయ్య, గడ్డం రాజేందర్, కోదాటి గోపాలకృ ష్ణ, గాజుల రమేష్, శ్రీరాముల కోటేశ్వర్‌రావు, పర్శ శ్రీధర్, పెండెం శివానంద్‌తో పాటు తదితరు లు పాల్గొన్నారు.

మహిళా సమ్మాన్ సేవింగ్ స్కీంను వినియోగించుకోవాలి



సేవింగ్స్ స్కీం కరపత్రాలు ఆవిష్కరిస్తున్న బాధ్యులు

నర్సంపేట : తపాలా శాఖ ప్రవేశపెట్టిన మహిళా సమ్మాన్ సేవింగ్ పథకాన్ని మహిళలు వినియోగిం చుకోవాలని నర్సంపేట పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.ర మేష్ అన్నారు. ఈ మేరకు మహిళా సమ్మాన్ సేవిం గ్ సర్టిఫికెట్ పథకానికి సంబంధించిన కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పథకంలో కనీస పెట్టు బడి రూ.వెయ్యి నుంచి రూ.2లక్షల వరకు పెట్టు కోవచ్చని తెలిపారు. అలాగే రెండు సంవత్సరాల పెట్టుబడికి గాను ప్రస్తుత ఆకర్షనీయమైన వడ్డీ 7.5శాతం(త్రైమాసిక చెల్లింపు)గా నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ పథకం మధ్య తరగతి మహి ళల కోసం ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తోం దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోస్ట్‌మా స్టర్ దార్ల రాజేందర్, బీపీఎంలు రాజశేఖర్, అశోక్, లక్ష్మయ్య, కృష్ణమూర్తి, సతీష్‌చంద్ర, అఫ్రోజ్, సతీష్, సారంగం, రవళితో పాటు తదితరులు పాల్గొన్నారు.

మండల కమిటీ ఎన్నిక

పర్వతగిరి : జాతీయ మానవ హక్కుల కమిటీ(ఎన్‌హెచ్‌ఆర్‌సీ) పర్వతగిరి మం డల శాఖ అధ్యక్షుడిగా గారె జయరాజ్‌ను నియమించినట్లు జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గూడూరు మాంచాలక్క తెలిపారు. ఈమేరకు మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు సొరం జితేందర్ అధ్యక్షతన మం గళవారం మండల కార్యవర్గ నియామక సమావేశం నిర్వహించి నూతన కమిటీని ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా జేరిపోతుల వంశీకృష్ణ, ఉపాధ్య క్షుడిగా కాసర్ల రాజు, సంయుక్త కార్యదర్శిగా బానోత్ రమేష్, ప్రచార కార్యదర్శి గా భూక్యా ప్రవీణ్, ఈసీ మెంబర్లుగా మచ్చ రవి, భార్గవ్, పాషా, ప్రణీత్‌లను నియమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జాతీయ మానవ హకుకల కమిటీ స్థాపించబడిందని తెలిపారు. రాష్ట్ర ఈసీ మెంబర్ గౌర వుడి భాస్కర్‌రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి, ఉపాధ్యక్షుడు నెహ్రూనాయక్, సంయుక్త కార్యదర్శి గుణదల మురళీమోహన్ పాల్గొన్నారు.